www.prajasakti.com

ప్రజాశక్తి

బుధవారం 13 నవంబర్ 2024

5

తూర్పుగోదావరి

విద్యార్థులంతా బడి భోజనం చేయాలి

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

రాష్ట్ర ప్రభుత్వ పాఠశాలల్లో డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనం పేరుతో విద్యార్థులకు పోషకాహారాన్ని అందచేస్తోందని విద్యాశాఖ కార్యాలయ అసిస్టెంట్ డైరెక్టర్ ఇ.వెంకట్ రాజు అన్నారు. మంగళవారం స్థానిక పంకాయల వారి వీధిలోని ఓల్డ్ టౌన్ స్పెషల్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రాథమిక పాఠశాలను ఎడి ఆకస్మికంగా సందర్శించారు. విద్యార్థులకు అందజేస్తున్న మధ్యాహ్నబడి భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు ప్రత్యేక పోషకాలతో కూడిన ఫోర్టిఫైడ్ బియ్యాన్ని ఈ పథకానికి వినియోగిస్తోందని తెలిపారు. హెచ్‌ఎం ఎస్‌ఆర్.తులసి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అట్టహాసంగా గోపిమూర్తి నామినేషన్

- ఉద్యోగ, ఉపాధ్యాయ,ప్రజా సంఘాల భారీ ర్యాలీ
- అడుగడుగునా మద్దతుదారుల స్వాగతం
- పాల్గొన్న పిడిఎఫ్ ఎంఎల్‌సిలు, ఉద్యోగ, ఉపాధ్యాయ, ప్రజా సంఘాల నాయకులు

పిడిఎఫ్ ఎంఎల్‌సిలు లక్ష్మణరావు, ఇళ్ల వెంకటేశ్వరరావు, మద్దతు దారులతో టీచర్స్ ఎంఎల్‌సి అభ్యర్థి గోపిమూర్తి అభివాదం

ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి

ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల టీచర్స్ ఎంఎల్‌సిగా పిడిఎఫ్ అభ్యర్థిగా బొర్రా గోపిమూర్తి నామినేషన్ సోమవారం అట్టహాసంగా జరిగింది. ఉద్యోగ, ఉపాధ్యాయ, ప్రజా సంఘాల ఆధ్వర్యాన భారీ ర్యాలీగా వచ్చి ఆయన కలెక్టరేట్‌లోని రిటర్నింగ్ అధికారికి నామినేషన్‌ను దాఖలు చేశారు. ఆయన వెంట పిడిఎఫ్ ఎంఎల్‌సిలు కెఎస్.లక్ష్మణరావు, ఇళ్ల వెంకటేశ్వరరావు ఉన్నారు.

ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల నుంచి కార్యకర్తలు, నాయకులు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. ఉదయం 7.30కు భీమవరం నుంచి ర్యాలీగా బయలుదేరి ఏలూరు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రావులపాలెం, మండపేట, రామచంద్రపురం మీదుగా ఉదయం 11.30 గంటలకు ఆయన కాకినాడ చేరుకున్నారు. స్థానిక అన్నమ్మ ఘాటీ సెంటర్ నుంచి ర్యాలీగా బాలాజీ చెరువు సెంటర్ మీదుగా మధ్యాహ్నం 12 గంటలకు కలెక్టరేట్‌కు చేరుకున్నారు. నామినేషన్ అనంతరం కలెక్టరేట్ సమీపంలో యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు అధ్యక్షతన బహిరంగ సభ జరిగింది.

ముఖ్యఅతిథిగా హాజరైన ఎంఎల్‌సి కెఎస్.లక్ష్మణరావు మాట్లాడుతూ షేక్ సాబ్జీ ఆకాల మరణంతో ఉప ఎన్నిక అనివార్యమైందన్నారు. గోపీమూర్తిని గెలిపించుకోవడం ద్వారా సాబ్జీకి ఘనమైన నివాళులు అర్పించాలన్నారు. అలాగే కాకినాడలో త్వరలో జరగనున్న యుటిఎఫ్ స్వర్ణోత్సవాలకు ఈ గెలుపును కానుకగా ఇవ్వాలని కోరారు. శాసన మండలి పునరుద్ధరణ అయిన తర్వాత 16 స్థానాలకు ఎనిమిది స్థానాల్లో యుటిఎఫ్ బలపరిచిన అభ్యర్థులను నిలిపించిందన్నారు. నాడు గెలుస్తారో లేదో తెలియని సమయంలో కూడా ఏడు స్థానాల్లో విజయం సాధించామన్నారు. ఇందుకు కారణం యుటిఎఫ్ కార్యకర్తలు, అభిమానులు మాత్రమే అన్నారు. 2007లో పిడిఎఫ్‌గా ఏర్పడిన 17 ఏళ్లలో 13 మంది గెలుపొందిన చరిత్ర పిడిఎఫ్‌కే ఉన్నదన్నారు. గోపిమూర్తిని కూడా గెలిపించుకుని బలాన్ని చాటాలన్నారు. 2006లో కాంట్రాక్టు అసోసియేషన్ ఏర్పడడానికి పిడిఎఫ్ కారణమన్నారు. పిడిఎఫ్ ఎంఎల్‌సిల పోరాటం వల్లే కాంట్రాక్టు సిబ్బంది వేతనాలు పెరిగాయని గుర్తు చేశారు. ప్రస్తుతం వారి రెగ్యులర్ కోసం పోరాటం నిర్వహిస్తున్నామన్నారు. అప్రెంటిస్ విధానం రద్దు కోసం గళాన్ని వినిపించి పోరాటాన్ని గుర్తు చేశారు. ఇలా అనేక సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్న పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపించుకోవాలన్నారు.

మరో ఎంఎల్‌సి ఐవి మాట్లాడుతూ గోపీమూర్తిని గెలిపించడం అంటే పిడిఎఫ్‌ను గెలిపించడమే అన్నారు. 2007 నుంచి 13 మంది ఎంఎల్‌సిలు 23 సార్లు గెలవడం ఈ రాష్ట్ర చరిత్రలో నిలిచిపోతుందన్నారు. ప్రజా ఉద్యమం చరిత్ర ఉన్న అభ్యర్థులనే పోటీలో ఉంటున్నారన్నారు. బూర్జువా పార్టీలకు ప్రత్యామ్నాయంగా పిడిఎఫ్ పని చేస్తుందన్నారు.

ఉమ్మడి గోదావరి జిల్లాల టీచర్స్ ఎంఎల్‌సి అభ్యర్థి గోపీమూర్తి మాట్లాడుతూ సాబ్జీ మృతితో ఉప ఎన్నిక జరుగుతున్న తరుణంలో తనను గెలిపించి ఆయనకు ఘనమైన నివాళులు అర్పించాలన్నారు.కార్పొరేట్ వ్యక్తులకు వ్యతిరేకంగా పోటీ చేస్తున్న ఎన్నికల్లో అందరూ సంఘటితమై బలపర్చాలన్నారు. విద్యారంగం, ఉద్యోగ, ఉపాధ్యాయులు, ప్రజాసమస్యలపై గళమెత్తేది పిడిఎఫ్ ఎంఎల్‌సిలు మాత్రమే అని గుర్తు చేశారు. కాంట్రాక్ట్ లెక్చరర్లు, గెస్ట్ లెక్చరర్ల పక్షాన పోరాడతామన్నారు. శ్రమ దోపిడీకి గురవుతున్న ప్రైవేటు టీచర్ల సమస్యలపైనా ఉద్యమిస్తామన్నారు.

యుటిఎఫ్ సీనియర్ నాయకులు చిట్టిబాబు మాట్లాడుతూ మనకోసం, ప్రజల కోసం పనిచేస్తున్న పిడిఎఫ్ ఎమ్మెల్సీలను గెలిపించుకోవాలన్నారు. లెక్చరర్ల అసోసియేషన్ రాష్ట్ర నాయకులు గాంధీ మాట్లాడుతూ ఎటువంటి ప్రలోభాలకు గురికాకుండా పిడిఎఫ్ అభ్యర్థిని గెలిపించుకోవాలన్నారు. ప్రజల కోసం పనిచేసే వారిని చట్టసభలకు పంపించాలని పిలుపునిచ్చారు. సిఐటియు రాష్ట్ర నాయకులు సుబ్బారావమ్మ మాట్లాడుతూ కుల, మత ప్రాంతీయ రాజకీయాలకు అతీతంగా పిడిఎఫ్ ఎంఎల్‌సిలు పనిచేస్తున్న తీరు ప్రశంసనీయమన్నారు.

సిఐటియు రాష్ట్ర నాయకులు ఎవి.నాగేశ్వరరావు మాట్లాడుతూ సిఐటియుగా, రాష్ట్ర ప్రభుత్వ కాంట్రాక్ట్ ఉద్యోగుల సంఘం తరఫున గోపీమూర్తికి తమ సంపూర్ణ మద్దతును ప్రకటిస్తున్నామన్నారు. ఎపిటిఎఫ్ నాయకులు వెంకట్రావు మాట్లాడుతూ పిడిఎఫ్ ఎంఎల్‌సిల గెలుపునకు ఎపిటిఎఫ్ కట్టుబడి ఉందన్నారు. కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ.మాల్యాద్రి మాట్లాడుతూ గోపీమూర్తి గెలుపు దాదాపుగా ఖాయం అయిందన్నారు. ప్రజల పక్షాన నిలిచి మాట్లాడగల శక్తి పిడిఎఫ్‌కే ఉందన్నారు.కాంట్రాక్టు లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు జి.మాణిక్యం మాట్లాడుతూ నీతి, నిజాయితీ నిబద్ధత గల వ్యక్తులు మాత్రమే పిడిఎఫ్ ఎంఎల్‌సిలుగా పనిచేస్తున్నారన్నారు.

ఈ సభలో కాకినాడ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నగేష్, చక్రవర్తి, తూర్పుగోదావరి జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జయకర్, షరీఫ్,కోనసీమ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పెంకే వెంకటేశ్వరరావు, సుబ్బారావు, ఏలూరు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రవికుమార్, అలీ, పశ్చిమ గోదావరి జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రామబద్రం, విజయ రామరాజు,అల్లూరి సీతారామరాజు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు విల్సన్, మహేష్, రాష్ట్ర కార్యదర్శులు ఎన్.అరుణ కుమారి, జ్యోతిబసు, టి.అన్నారం, ఎపిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఉదయ బ్రహ్మం, లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు సురేష్, పాలిటెక్నిక్ కాలేజీల అసోసియేషన్ రాష్ట్ర నాయకులు రాఘవేంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మద్దతుదారులతో నామినేషన్‌కు ర్యాలీగా వస్తున్న గోపిరాజు

సభలో మాట్లాడుతున్న పిడిఎఫ్ ఎంఎల్‌సిలు లక్ష్మణరావు, ఐవి

పోస్టర్ ఆవిష్కరిస్తున్న సిపిఎం నాయకులు

ప్రజా సమస్యలు పరిష్కరించాలి : సిపిఎం

ప్రజాశక్తి-చాగల్లు

ప్రజా సమస్యలు పరిష్కరించాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన ప్రజా పోరు కార్యక్రమం పోస్టర్‌ను మంగళవారం చాగల్లు బస్టాండ్ సెంటర్ వద్ద ఆవిష్కరించారు. అనంతరం కరపత్రాలు పంపిణీ చేశారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు ఎం.సుందర్ బాబు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలపై పెను భారాలు మోపుతున్నాయని, ధరలకు అడ్డూ అదుపూ లేకుండా పోయిందన్నారు. సామాన్య మధ్యతరగతి ప్రజల జీవితాలు దుర్భరంగా మారుతున్నాయని సిపిఎం కేంద్ర కమిటీ పిలుపులో భాగంగా ఈ నెల 8వ తేదీ నుంచి 14వ తేదీ వరకు నియోజకవర్గంలో విస్తతంగా ప్రచార కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం శాఖా కార్యదర్శి కెకె.దుర్గారావు, గారపాటి వెంకటసుబ్బారావు, కంకటాల బుద్ధుడు, ఎస్.ఆదాం, కె.కొండయ్య పాల్గొన్నారు.

కడియంలో ట్రైనీ ఐఎఎస్‌ల పర్యటన

ప్రజాశక్తి-కడియం

వివిధ రాష్ట్రాలకు చెందిన 10 మంది ట్రైనీ ఐఎఎస్‌లు క్షేత్ర స్థాయి శిక్షణలో భాగంగా మంగళవారం కడియం మండలాన్ని సందర్శించారు. రెండు బృందాలుగా ఏర్పడి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పనుల తీరుతెన్నులను పరిశీలించారు. ఒక బృందం మండలంలోని జేగురుపాడును సందర్శించగా మరో బృందం పొట్టిలంకలో పర్యటించింది. జిల్లా, మండల స్థాయి అధికారులు ఈ బృందం వెంట ఉండి పథకాలు ఎలా అమలవుతున్నాయో ప్రత్యక్షంగా చూపించారు. తొలుత జేగురుపాడు చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలించిన అనురాగ్ బాబెల్ (టీమ్ లీడర్), ప్రియా రాణి, ఎస్.బేగం, పారత్, కె.భక్షి బృందానికి ఆ గ్రామ సర్పంచ్ యాదల సతీష్ చంద్ర స్టాలిన్, ఉప సర్పంచ్ పాతూరి రాజేష్, ఎంపిటిసి నాగిరెడ్డి రామకృష్ణ ఘన స్వాగతం పలికారు. అక్కడ చెత్త సేకరణ, వర్మి కంపోస్టు తయారీ, సేంద్రియ ఎరువుల ఉత్పత్తిని పరిశీలించారు. డిపిఒ ఎం.నాగలత, డిఆర్‌డిఎ పీడీ మూర్తి, ఎంపిడిఒ కిషోర్, ఎఒ సుబ్బారావు, ఇఒపిఆర్‌డి రామ్‌ప్రసాద్ జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఎస్.మాధవరావు రైతులకు ప్రభుత్వం సహాయ సహకారాలను వివరించారు.

విలేకరులతో మాట్లాడుతున్న మాజీ మంత్రి వనిత

మహిళలపై పెరిగిన అఘాయిత్యాలు : వనిత

ప్రజాశక్తి-గోపాలపురం

రాష్ట్రంలో మహిళలపై అఘాయిత్యాలు, అత్యాచారాలు పెరుగుతున్నాయని మహిళలకు రక్షణ లేకుండా పోయిందని మాజీ హోమ్ మంత్రి తానేటి వనిత అన్నారు. గోపాలపురం మండలం హుక్కుంపేటలో అత్యాచారానికి గురైన మహిళను మంగళవారం గోపాలపురం ప్రభుతాసుపత్రిలో వనిత పరామర్శించారు. అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళల పట్ల జరుగుతున్న అఘాయిత్యాలు, అత్యాచారాలపై ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, హెమ్ మంత్రి అనిత, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పందించడం లేదన్నారు. మహిళలకు రాష్ట్రంలో రక్షణ లేకుండా పోయిందన్నారు. ప్రభుత్వం ఏర్పడి ఐదు నెలలు పూర్తయినా మహిళలకు భద్రత కల్పించలేకపోయారని విమర్శించారు. బాధితురాలికి వైసిపి అండగా ఉంటుందని, ప్రభుత్వం ఆమెకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఆమె వెంట జెడ్‌పిటిసి కాకులపాటి లలిత, ఎస్‌కె.ఖాదర్ వలీ, పోతిరెడ్డి నాగరాజు, వెలగా శ్రీరామ్మూర్తి, కూసం రామ్మోహన్ రెడ్డి, సాలి వేణు, ముల్లంగి శ్రీనివాస్ రెడ్డి, శ్యామ్ సుందర్ రెడ్డి పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



పొగాకు పంటలో నియంత్రణ పాటించాలి

ప్రజాశక్తి-గోపాలపురం

పొగాకు బోర్డు అనుమతి మేరకే పంటలు పండించాలని పొగాకు సాగులో నియంత్రణ పాటించాలని రాజమహేంద్రవరం రీజనల్ మేనేజర్ జివిఎల్‌కె.ప్రసాద్, వేలం నిర్వహణాధికారి అమూల్ డి.సామ్ రైతులకు సూచించారు. మంగళవారం గోపాలపురం పొగాకు బోర్డు వేలం కేంద్రం వద్ద 2024-25 పొగాకు పంట సాగు కాలానికి సంబంధించి రైతులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా పొగాకు ఉత్పత్తులకు ధర ఆశాజనకంగా ఉందని, పొగాకు వినియోగం పెరగలేదని చెప్పారు. పొగాకు గిరాకీ సరఫరా ఆధారితంగా ఉండే వాణిజ్య ఈ పంట అయినందున రైతులు, పొగాకు బోర్డు అనుమతించిన మేరకే 4100 కేజీల నాణ్యమైన పొగాకును వీలైనంత తక్కువ విస్తీర్ణంలో ఎకరాకు దిగుబడులు పెంచుకుని లాభసాటిగా సాగు చేయాలని సూచించారు. ఈ ఏడాది పంటకాలానికి అధికారులు సూచించిన దానికంటే అధికంగా పండించిన పొగాకు పంటపై పెనాల్టీ విధిస్తామని తెలిపారు. అంతర్జాతీయ మార్కెట్లో ఏర్పడిన కొరత కారణంగా డిమాండ్ ఏర్పడి అధిక ధర లభిస్తుందన్నారు. ప్రపంచ దేశాల్లో మార్కెట్లో పొగాకు ఉత్పత్తి పెరిగితే డిమాండ్ తగ్గుతుందనే సత్యాన్ని రైతులు గ్రహించాలన్నారు. రైతులు తప్పనిసరిగా పంట నియంత్రణ పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కోట్రేస్, రఘు, రవి ఇల్లూరి రాంబాబు, పిన్నమనేని మధుమోహన్, గద్దె శేషగిరిరావు, పరిమి జగదీష్ పాల్గొన్నారు.

న్యుమోనియా లక్షణాలపై అవగాహన

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

న్యుమోనియా లక్షణాలను వెంటనే గుర్తించడం వల్ల ఐదేళ్ల లోపు వయస్సు గల పిల్లల ప్రాణాలను కాపాడవచ్చని వైద్యాధికారి డాక్టర్ ఆర్‌ఎస్‌ఎస్‌వి.ప్రసాద్ సిబ్బందికి సూచించారు. ఉండ్రాజవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద మంగళవారం న్యుమోనియాపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రసాద్ మాట్లాడుతూ న్యుమోనియా ఒక ప్రమాదకరమైన వ్యాధి అని, 5 ఏళ్ల వయసు లోపు పిల్లల మరణాలకు అది అతి ముఖ్య కారణమని తెలిపారు. ఫిబ్రవరి 28వ తేదీ వరకు న్యుమోనియాపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తారన్నారు. దగ్గు, జలుబు ఎక్కువగా ఉండటం, ఎక్కువ సార్లు వేగంగా శ్వాస తీసుకోవడం, శ్వాస తీసుకునే సమయంలో డొక్కలు ఎగర వేయడం, అధిక జ్వరంతో ఉండటం వంటివి న్యుమోనియా లక్షణాలన్నారు. మండల కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఎం. సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ పైన ఉన్న లక్షణాలతో పిల్లలు ఉన్నట్లయితే ఇంటి వైద్యంతో సమయం వథా చేయకుండా, దగ్గరలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకెళ్లి, సరైన సమయంలో సరైన వైద్యం పొందాలన్నారు. అలా చేయడం వల్ల న్యుమోనియాతో ప్రాణాలు కోల్పోకుండా కాపాడవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో కెడివిఎల్ కుమారి, మహిళా ఆరోగ్య పర్యవేక్షకులు కె.నాగమణి, ఎంఎల్‌హెచ్‌పిలు, మహిళా ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

చట్టవ్యతిరేక కార్యకలాపాలను అడ్డుకోవాలి

ప్రజాశక్తి - సీతానగరం

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో చైల్డ్ డెవలప్మెంట్ ప్రాజెక్టు ఆఫీసర్ జె.ఝాన్సీ అధ్యక్షతన జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ సెక్రటరి ప్రకాష్ ఆధ్వర్యంలో మంగళవారం విధాన్ సే సమాధాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రకాష్ బాబు మాట్లాడుతూ విభిన్న వృత్తులు చేసుకునే 60 మంది మహిళలకు లీగల్ అవేర్నెస్ కోసం ఈ సమావేశం ఏర్పాటు చేసినట్టు తెలిపారు. మహిళలు పని చేసే ప్రదేశాల్లో సమస్యలు ఎదురైతే తమ దృష్టికి తీసుకుని రావాలని తెలిపారు. మహిళల గృహహింస, బాల్య వివాహాలు, అక్రమ రవాణా ఇలా చట్టవ్యతిరేకమైన కార్యక్రమాలను అడ్డుకోవాలని పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ భారతి మాట్లాడుతూ భారత రాజ్యాంగంలో మహిళలకు ప్రత్యేక చట్టాలు ఉన్నాయని, ప్రతి మహిళకూ చట్టాలపై అవగాహన ఉండాలని సూచించారు. ఎస్ఐ రామ్ కుమార్, మండల సెక్టార్ సూపర్ వైజర్లు బి.ఇందిరా భారతి, కె.పెదలక్ష్మి, ఎం.వరలక్ష్మి, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత ఇసుకకు నిబంధనలు తప్పనిసరి

ప్రజాశక్తి-పెరవలి

ఉచిత ఇసుక తరలింపునకు అధిక ఛార్జీలను వసూలు చేస్తున్నారనే ఫిర్యాదుల నేపథ్యంలో మంగళవారం తాడేపల్లిగూడెం ఆర్‌డిఒ కతీబ్ కౌసర్ భానో తీపర్రు ఇసుక ర్యాంపును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్‌డిఒ మాట్లాడుతూ ఉచిత ఇసుక తరలింపు నిమిత్తం ప్రభుత్వ నియమాలను తప్పనిసరిగా అమలు చేయాలని కాంట్రాక్టర్లను ఆదేశించారు. ఉచిత ఇసుక పొందాలనుకునే లబ్ధిదారులు సచివాలయాల వద్ద నుంచి నిర్మాణ నిమిత్తం అనుమతి పత్రంతో ఎవరి అనుమతి లేకుండా లోడింగ్ నిమిత్తం ఛార్జీలు చెల్లించి తీసుకు వెళ్ళవచ్చు అన్నారు. తహశీల్దార్లు అచ్యుత కుమారి, తణుకు తహశీల్దార్ వర్మ, డిప్యూటీ తహశీల్దారు కె.సన్నిబాబు విఆర్ఒలు కె.రామకుమార్, నారాయణ, పి.భీమరాజు, సత్యనారాయణ, గణపతి పాల్గొన్నారు.

ఆర్ట్స్ కళాశాలలో గ్రంథాలయ వారోత్సవాలు

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

ఈ నెల 14వ తేదీ నుండి 20వ తేదీ వరకు ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో గ్రంథాలయ వారోత్సవాలను నిర్వహిస్తున్నామని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రామచంద్ర ఆర్‌కె తెలిపారు. మంగళవారం ఆయన ఆహ్వాన పత్రికను ఆవిష్కరించారు. పుస్తకాలు మానవ మేధస్సుకు, జ్ఞానానికి ఆధారాలని, గ్రంథాలయ వారోత్సవాల వల్ల విద్యార్థులకు పుస్తక పఠనంపై ఆసక్తి కలుగుతుందని, విద్యార్థులకి వివిధ అంశాలలో అవగాహన కలిగేందుకు, వారిలో సృజన తట్టి లేపేందుకు విద్యార్థులకు వివిధ రకాల పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు.

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ప్రిన్సిపల్, సిబ్బంది

ఇకెవైసి పూర్తి చేసి ధాన్యం అమ్మకోవచ్చు

ప్రజాశక్తి - సీతానగరం

మంగళవారం సీతానగరం మండలంలో పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో రైతు సేవాకేంద్రాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారు. రాపాక, చినకొండేపూడి కేంద్రాలను కోరుకొండ వ్యవసాయ సంచాలకులు మల్లికార్జునరావు, సీతానగరం వ్యవసాయ అధికారి సూర్య రమేష్, తహశీల్దారు శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కోరుకొండ వ్యవసాయ సంచాలకులు మల్లికార్జునరావు మాట్లాడుతూ ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో రైతులకు ఉపయెగపడేలా ధాన్యం కేంద్రాలు ఏర్పాటు చేశామని తెలిపారు.తహశీల్దారు శ్రీనివాస్ మాట్లాడుతూ పూర్తి స్థాయిలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఉపయెగించుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ఒ నాగలక్ష్మి, ఎఇఒ ఎన్.గురు ప్రియ, విఎలు శ్రీనివాస్, చేతన్ పాల్గొన్నారు.

హెచ్ఐవి, టిబి, డెంగ్యూపై అవగాహన

ప్రజాశక్తి -గోకవరం

మండల కేంద్రమైన గోకవరం కెవిఎస్ డిగ్రీ కళాశాలలో నాకో ఎపి సెక్స్ ఆధ్వర్యంలో హెచ్ఐవి ఎయిడ్స్, టిబి, డెంగ్యూ వ్యాధులపై కళాశాల ప్రిన్సిపల్ పివివి ప్రసాద్ ఆధ్వర్యంలో మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎఉపి సెక్స్ హెచ్ఐవి ప్రాజెక్ట్ మేనేజర్ వీరాంజనేయులు పాల్గొని మాట్లాడారు. హెచ్ఐవి ఎయిడ్స్, టిబి, డెంగ్యూ వ్యాధులపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఒఆర్‌డబ్ల్యుఎస్ ఎస్.వాసు, శేఖర్, తేజ పాల్గొన్నారు.

నేడు ఆర్‌జిఎస్ఎ కార్యాచరణపై శిక్షణ

ప్రజాశక్తి - బిక్కవోలు

బిక్కవోలు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం ఆర్‌జిఎస్ఎ కార్యచరణ ప్రణాళికపై 2025-26కు సంబంధించిన వాటిపై శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తామని ఎంపిడిఒ వి.శ్రీనివాస్ తెలిపారు. మండల స్థాయి అధికారులకు, పంచాయతీ కార్యదర్శులకు, డిజిటల్ అసిస్టెంట్లు, ఇద్దరు విఒల ప్రెసిడెంట్లకు శిక్షణ కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు.

బాలుని వైద్యానికి జనసేన ఆర్థిక సాయం

ప్రజాశక్తి -దేవరపల్లి

దేవరపల్లి గ్రామానికి చెందిన ఐదేళ్ల బాలునికి దీపావళి రోజున కంట్లో నిప్పురవ్వ పడి గాయం కావడంతో బాలునికి కంటి వైద్యం నిమిత్తం జనసేన పార్టీ తరఫున రూ.20 వేల ఆర్థిక సాయం అందజేశారు. జనసేన పార్టీ ఇన్‌ఛార్జి సువర్ణరాజు, నియోజకవర్గ నాయకులు అనిశెట్టి గంగరాజు, మండల ఉపాధ్యక్షుడు చప్పటి శివ, పసుపులేటి ప్రసాద్, కంబాల సత్తిబాబు, జాజిమొగ్గల శ్రీనివాస్, మాధవరపు వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

పలు ప్రాంతాల్లో కమిషనర్ తనిఖీ

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

నగరంలోని పలు ప్రాంతాలను కమిషనర్ కేతన్ గార్గ్ మంగళవారం తనిఖీ చేశారు. గోదావరిలో వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించి, కార్తికమాసంలో గోదావరి స్నానం ఆచరించే యాత్రికులకు అసౌకర్యం లేకుండా చూడాలని, విఎల్.పురం పార్కు అభివృద్ధికి ప్లాన్ తయారు చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు. కోటిలింగాలఘాట్, ఆర్యాపురం, పుష్కరఘాట్, కోటగుమ్మం సెంటర్, విఎల్.పురం తదితర ప్రాంతాల్లో ఆయన పర్యటించారు. గోదావరి గట్టుపై కోటిలింగాలపేట వద్ద నూతనంగా ఏర్పాటు చేయనున్న ఈట్ స్ట్రీట్‌ను ఆయన పరిశీలించారు. కోటగుమ్మం సెంటరులో ఆక్రమణలను తొలగించాలని ఆదేశించారు.

ఆటో డ్రైవర్లకు నిబంధనలపై అవగాహన

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

ధవళేశ్వరంలోని స్థానిక బస్టాండ్ సెంటర్‌లో ఎస్‌పి నందకిషోర్, సౌత్ జోన్ డిఎస్‌పి భవ్యకిషోర్ ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ రూల్స్, నేరాలపై మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ధవళేశ్వరం సిఐ గణేష్, ఎస్ఐ హరిబాబు, విఘ్నేశ్వర ఆటో యూనియన్ ప్రెసిడెంట్ రాధాకృష్ణ బుజ్జి, యూనియన్ గౌరవ అధ్యక్షుడు బాక్స్ ప్రసాద్ పాల్గొన్నారు.

14న ఆర్ట్స్ కళాశాలలో క్యాంపస్ ఇంటర్వ్యూలు

ప్రజాశక్తి- ప్రజాశక్తి -రాజమహేంద్రవరం

యాక్సిస్ బ్యాంకులో అసిస్టెంట్ మేనేజర్ ఉద్యోగాల కోసం నవంబర్ 14న గవర్నమెంట్ కళాశాలలో ఏదైనా డిగ్రీ పాసైన 30 ఏళ్ల లోపు వయసు కలిగి 2013 నుంచి 2023వ సంవత్సరాల్లో డిగ్రీ పాస్ అయిన విద్యార్థులకు క్యాంపస్ ఇంటర్వ్యూలు నిర్వహిస్తామని ప్రిన్సిపల్ రామచంద్ర ఆర్.కె తెలిపారు. అర్హత కలిగిన విద్యార్థులు 14వ తేదీ ఉదయం 10 గంటలకు తమ విద్యార్హత సర్టిఫికెట్లుతో హాజరు కావలెనని కళాశాల జెకెసి కో ఆర్డినేటర్ డాక్టర్ బి.హరినాథ్ రెడ్డి తెలిపారు.

14 నుంచి గ్రంథాలయ వారోత్సవాలు

ప్రజాశక్తి-పెరవలి

గ్రంథాలయాల్లో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను ఈ నెల 14వ తేదీ నుండి 20వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్టు గ్రంథ పాలకులు తెలిపారు. 14వ తేదీ మండల విద్యాశాఖ అధికారి స్వరూప్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రతిరోజు పలు కార్యక్రమాలు నిర్వహిస్తామమన్నారు. బాలల దినోత్సవం, పుస్తక ప్రదర్శన, మాదకద్రవ్యాలపై అవగాహన కల్పిస్తున్నట్టు వెంకటలక్ష్మి, కె.వెంకటేశ్వర్లు, ఎం.వెంకటేశ్వర్లు తెలిపారు.

ఉచిత ఇసుక నిబంధనలు పాటించాలి

ప్రజాశక్తి - సీతానగరం

మండలంలో వంగలపూడి ఓపెన్ రీచ్ ద్వారా గృహ నిర్మాణాల కోసం ట్రాక్టర్ ద్వారా ఉచిత ఇసుక కావాల్సిన లబ్ధిదారులు నిబంధనలు పాటించాలని సీతానగరం తహశీల్దారు శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటి వివరాలు, ఇసుక రవాణాకు వినియోగించే ట్రాక్టర్, డ్రైవర్ పూర్తి వివరాలు పంచాయతీ కార్యదర్శికి తెలియపరచాలన్నారు. సంబంధిత పంచాయతీ కార్యదర్శి వద్ద పొందిన అనుమతి పత్రం సమర్పించి ఉచిత ఇసుకను పొందవచ్చన్నారు.

వాలీబాల్ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి -దేవరపల్లి

దుద్దుకూరు జెడ్‌పి హైస్కూల్ విద్యార్థినీ విద్యార్థులు వాలీబాల్ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ఇటీవల విజయనగరం జిల్లా భోగాపురంలో జరిగిన 68వ అండర్ 14 రాష్ట్ర స్థాయి వాలీబాల్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో బాలురు నాలుగో స్థానం, బాలికలు తృతీయ స్థానాల్లో గెలుపొందారు. దుద్దుకూరు గ్రామానికి చెందిన పైడిమల్ల హనీ రతజ పతకం సాధించింది మరొక విద్యార్థి పావడ నవీన్ కుమార్ వాలీబాల్ పోటీలో ప్రత్యేకమైన ప్రతిభ కనబరచడంతో జాతీయస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికయ్యాడు. విద్యార్థి నవీన్ కుమార్, హనీని పాఠశాల హెచ్‌ఎం స్వర్ణకుమారి పీడి రామ్‌కుమార్, గ్రామస్తులు అభినందించారు

అగ్ని ప్రమాద బాధితులకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

మండలంలోని కాల్దరిలో అగ్ని ప్రమాద బాధిత కుటుంబాలను నిడదవోలు మాజీ ఎంఎల్ఎ బూరుగుపల్లి శేషారావు మంగళవారం పరామర్శించారు. బాధిత కుటుంబాలు ఒక్కొక్కరికీ రూ.ఐదు వేల చొప్పున ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చీపుళ్ల కుమారి, ఉప సర్పంచ్ ఈర్పిన సత్యనారాయణ, సింహాద్రి రామకృష్ణ, వీరమళ్ల బాలాజీ పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

గాయపడిన వ్యక్తి మృతి

ప్రజాశక్తి - గొల్లప్రోలు

మండలంలోని తాటిపర్తి గ్రామానికి చెందిన దిమ్మల కృష్ణ(36) ప్రమాదవశాత్తు చెట్టు పైనుంచి జారి పడి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. గత నెల 28వ తేదీన తాటిపర్తి గ్రామంలో సుబాబు చెట్లు నరకడానికి కూలి పనికి వెళ్లిన కృష్ణ ప్రమాదవశాత్తు చెట్టు పైనుంచి కిందకు పడిపోయాడు. సమాచారం తెలుసుకున్న కుటుంబీకులు హుటాహుటీన కాకినాడ జిజిహెచ్‌కు తరలించారు. నాటి నుంచి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. అయితే సోమవారం రాత్రి ఆరోగ్యం విషమించడంతో మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. కుటుంబీకులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు.

వెయ్యి లీటర్ల బెల్లపు ఊట ధ్వంసం

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని జె.తిమ్మాపురం గ్రామంలో మంగళవారం నిర్వహించిన దాడుల్లో సారా తయారీకి సిద్ధంగా ఉంచిన 1000 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేసినట్లు ఎక్సైజ్ సిఐ కెవివిడి. అర్జునరావు తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ అక్టోబర్ 19 నుంచి ఇప్పటివరకూ పులిసి న బెల్లపు ఊట, డ్యూటీ పైడ్ లిక్కర్ (డిపిఎల్), సారా 18 కేసులు, 4.68 లీటర్ల డిపిఎల్, 39.5 లీటర్ల సారా యి సీజ్ చేసి 8,400 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేశామన్నారు. ఏడుగురిని బైండోవర్ చేసినట్లు తెలిపారు.

బెల్ట్ షాపులపై దాడులు

ప్రజాశక్తి - ఆలమూరు, ముమ్మిడివరం

ఆలమూరు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని మండపేట టౌన్‌లో బెల్ట్ షాపుల్లో మద్యం విక్రయిస్తున్న టి.ఇజ్రాయిల్, సూర్యనారాయణలను అరెస్టుచ చేసినట్లు ఎక్సైజ్ సిఐ నాగేశ్వరరావు మంగళవారం తెలిపారు. వారి నుంచి 21 మద్యం బాటిల్స్‌ను స్వాధీనం చేసుకుని, వారిపై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ ఎస్ఐ పి.రాంబాబు, సిబ్బంది పాల్గొన్నారు. అలాగే ముమ్మిడివరం మండలంలోని అయినాపురంలో బెల్ట్ షాపు నిర్వహిస్తున్న మట్టనాగభూషణంను అదుపులోకి తీసుకుని అతని నుంచి 9 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ సిఐ ఎల్.చిరంజీవి తెలిపారు. అలాగే మరో ముగ్గురు బెల్ట్ షాపు నిర్వాహకుల నుంచి 13 మద్యం సీసాలను స్వాధీనం చేసుకుని వారిని అరెస్టు చేసి కోర్టులో హాజరుపర్చినట్లు ఆయన తెలిపారు.

అత్యాచారం కేసులో వ్యక్తి అరెస్ట్

ప్రజాశక్తి - గోపాలపురం

మండలంలోని హుకుంపేటలో ఒక వివాహితపై అత్యాచారానికి పాల్పడిన వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ కె.సతీష్‌కుమార్ తెలిపారు. ఈ నెల 9వ తేదీన గ్రామానికి చెందిన ఒక వివాహిత ఇంటిలో ఒంటరిగా ఉండగా అదే గ్రామానికి చెందిన రాయపాటి సుబ్రహ్మణ్యం ఆమె ఇంటిలోకి ప్రవేశించి ఆమెపై అత్యాచారానికి పాల్పడ్డాడు. దీనిపై బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసును సిఐ బి.నాగేశ్వర్ నాయక్ దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ తెలిపారు.

14 నుంచి గ్రంథాలయ వారోత్సవాలు

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

స్థానిక శాఖ గ్రంథాలయంలో ఈనెల 14 నుంచి 20వ తేదీ వరకు 57వ. జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహి ంచనున్నట్లు గ్రంథాలయాధికారిణి డి.శివ కుమారి తెలిపారు. మంగళవారం ఆమె గ్రంథాలయ వారోత్సవాల వివరాలు తెలియజేశారు. 14న వందన సమర్పణ, 15న పుస్తక ప్రదర్శన, 16న వ్యాసరచన పోటీలు, 17న, చిత్ర లేఖన పోటీలు, 18న, విద్యార్థులకు జనరల్ నాలెడ్జ్ , 19న మహిళా దినోత్సవం, 20న విజేతలకు బహుమతి ప్రదానంతో గ్రంథా లయ వారోత్సవాలు ముగిస్తాయన్నారు. **మామిడికుదురు**: స్థానిక శాఖ గ్రంథాలయంలో ఈనెల 14నుంచి 18వ తేదీ వరకు గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహించనున్నట్లు గ్రంథాలయాధికారి సూర్యనారాయణ మంగళవారం తెలిపారు.

చేతి వృత్తుల వారికి శిక్షణ ఇవ్వాలి

ప్రజాశక్తి - అమలాపురం రూరల్

విశ్వకర్మ యోజన పథకంలో చేతివృత్తుల వారికి శిక్షణ అందించాలని జిల్లా దుర్గా మల్లేశ్వర స్వామి వడ్రంగి పనివారి సంక్షేమ సేవా సంఘం అధ్యక్షుడు సూర్యనారాయణ మూర్తి కోరారు. మంగళవారం అమలాపురం సంగం కార్యాలయంలో జరిగిన వార్షికోత్సవ కార్యక్రమంలో జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెడీమేడ్ వస్తువుల వల్ల ఉపాధి కోల్పోతున్న కార్మికులను ఆదుకోవాలని అన్నారు. వారికి అండగా నిలవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.

భాష్యం విద్యార్థికి అభినందన

ప్రజాశక్తి - రావులపాలెం

స్థానిక భాష్యం పాఠశాల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థి కొవ్వూరి లక్ష్మశ్రీ కిడ్స్ ప్రయిమరీ లెవల్ గ్రాండ్ ఫైనల్ చేతి రాత పోటీల్లో ప్రతిభ కనబరిచింది. ఈ సందర్భంగా మంగళవారం విద్యార్థినికి పలువురు అభినందనలు తెలిపారు. వివరాలు ఇవి.. ఇటీవల మహారాష్ట్ర రాష్ట్రంలో పూణెలో విజ్ కార్నివాల్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో ప్రతిభ కనబరచి రన్నర్‌గా నిలిచింది. టేబుల్ టెన్నిస్ క్రీడాకారిణి పూజ సహస్రబుధ చేతులు మీదుగా లక్ష్మశ్రీ ప్రశంసా పత్రంతో పాటు నగుదు అందుకుంది. భాష్యం విద్యాసంస్థలు చైర్మన్ రామకృష్ణ, ప్రిన్సిపల్ సూరిబాబు, డైరెక్టర్ హనుమంతరావు, జోనల్ శ్రీనివాస్, భవానీ జ్యోతి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కెవివిఎస్. సత్య నారాయణ రెడ్డి, ఆదిమహాలక్ష్మి విద్యార్థి లక్ష్మశ్రీకి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

రహదారి నిర్మించాలని వినతి

ప్రజాశక్తి - ఆలమూరు

జొన్నాడ - మండపేట ఆర్అండ్‌బి ప్రధాన రహదారిపై గోతులు పూడ్చాలని గుమ్మిలేరు సర్పంచ్ గుణ్ణం రాంబాబు అధికారులకు విన్నవించారు. జొన్నాడ - మండపేట ఆర్అండ్‌బి ప్రధాన రహదారిపై అడుగుకో ఉండటంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ రహదారి గోతుల్లో వాహనదారులు గాయాల పాలవుతున్నారన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి గుంతలను పూడ్చి, రహదారిని బాగు చేయాలని ఎంపిడిఒ రాజుకు మంగళవారం ఆయన వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఎఒ మెహర్ ప్రకాష్ పాల్గొన్నారు.

టెన్త్ విద్యార్థుల కోసం వంద రోజుల కార్యాచరణ

ప్రజాశక్తి - అమలాపురం

రాష్ట్ర ప్రభుత్వం ఉన్నత చదువులకు తొలిమెట్టు అయిన పదవ తరగతి విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు ప్రత్యేక ప్రణాళికతో అడుగులు వేస్తోందని జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ తెలిపారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ నందు మంగళవారం టెన్త్ విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించాలనే సంకల్పంతో రూపొందించిన వంద రోజులు కార్యాచరణ ప్రణాళికను జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల విద్యతోనే విద్యార్థుల చదువు ఆగిపోకూడదనే ఆలోచనతో వారి రేపటి భవితకు పాఠశాల విద్య నాంది కావాలని పదో తరగతి పరీక్షల్లో విద్యార్థులు తప్పిపోకూడదని ప్రత్యేక కార్యాచరణను ప్రతి ఏడాది చేపడుతున్నామని అన్నారు. పదో తరగతి విద్యార్థులకు ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులను నిర్వహిస్తూ 100 శాతం వారు ఉత్తీర్ణత సాధించేలా పకడ్బందీ ప్రణాళికతో అధికార యంత్రాంగం ముందుకు సాగుతోందన్నారు. పాఠశాల్లో తరగతుల నిర్వహణ అనంతరం, సాయంత్రం వేళ విద్యార్థులకు అల్పాహారం అందిస్తున్నదన్నారు. విద్యార్థులకు ఎప్పటికప్పుడు టెస్టులు నిర్వహించి, అధ్యయనంలో వెనకబడిన వారిపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నా రు. విద్యార్థులకు పాఠ్యాంశాలలో పట్టు సాధించేలా పునశ్చరణ తరగతులు పటిష్టంగా నిర్వహించాలన్నారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పదో తరగతి విద్యార్థులు ఈ యేడాది 100 శాతం ఉత్తీర్ణత సాధించడమే ధ్యేయంగా పెట్టుకొని విద్యా శాఖ ప్రత్యేక ఫోకస్ పెట్టిందన్నారు. ప్రతి ఏడాది పెరుగుతున్న విద్యార్థులకు అనుగుణంగా ఫలితాలు ఉండేలా జిల్లా అధికార యంత్రాంగం కార్యాచరణ రూపకల్పన చేసిందన్నారు. విద్యార్థులతోపాటు ఉపాధ్యాయులను సన్నద్ధం చేసిందన్నారు. ఈ కార్య క్రమంలో ఉప విద్యాశాఖ అధికారి కె.సూర్య ప్రకాశం, బి.హనుమంత రావు, తదితరులు పాల్గొన్నారు.

వంద రోజుల కార్యాచరణ ప్రణాళికను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ తదిరులు

బెల్ట్ షాపులు నిర్వహిస్తే చర్యలు

ప్రజాశక్తి - ఆలమూరు

బెల్ట్ షాపులు కానీ, ఎంఆర్‌పి కన్నా అధిక ధరలకు మద్యం విక్రయిస్తున్నట్లుగా సమాచారం ఉంటే తక్షణం చర్యలు తీసుకుంటామని ఆలమూరు ఎక్సైజ్ సిఐ ఐడి.నాగేశ్వరరావు హెచ్చరించారు. ఆయన మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ స్థానిక ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో ఎక్సైజ్ అధికారులు అక్టోబర్, నవంబర్ నెలల్లో నిర్వహించిన దాడుల్లో నాటు సారా, అక్రమ మద్యం విక్రయిస్తున్న 12 కేసులు నమోదు చేసి 13 మందిని అరెస్టు చేసినట్లు ఆలమూరు ఎక్సైజ్ సిఐ ఐడి.నాగేశ్వరరావు తెలిపారు.ఈ కేసుల్లో 42 లీటర్ల నాటు సారా 19 లీటర్లు అనధికార మద్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. దీంతోపాటు సుమారు 400 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేసి, రెండు ద్విచక్ర వాహనాలను కూడా స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. తరచు నాటు సారా, అక్రమ మద్యం విక్రయాలు చేపడితే వారిపై పిడి యాక్ట్ ప్రయోగిస్తామని నాగేశ్వరరావు తెలిపారు. బెల్ట్ షాపులు, నాటు సారా విక్రయిస్తున్నట్లు సమాచారం తెలిస్తే 9701287828 నెంబర్ కు ఫోన్ చేసి సమాచారం అందించాలని కోరారు. సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని నాగేశ్వరరావు తెలిపారు.

ఇందుపల్లిలో పవర్ లిఫ్టింగ్ పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి - అమలాపురం రూరల్

ఇందుపల్లి జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో హెచ్ఎం విత్తనాల శ్రీనివాసరావు అధ్యక్షతన ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అండర్-17 బాల బాలికల పవర్ లిఫ్టింగ్ పోటీలను మంగళవారం డిఇఒ షేక్ సలీం బాషా సర్పంచ్ చొల్లంగి శివాలినితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇటీవల మండల విద్యాశాఖ అధికారిగా ఉద్యోగోన్నతి పొందిన రేలంగి నాగ కుమార్, భమిడిపాటి అప్పాజీ లను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ పిల్ల మంగతాయారు, ఎస్‌జిఎఫ్ సెక్రెటరీ అడబాల విజయ్ శ్రీనివాస్, మేడిశెట్టి గణపతి రామారావు, డివైఇఒ గుబ్బల సూర్య ప్రకాశం, నాయకులు చొల్లంగి అప్పాజీ, పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు వీరమల్లు నరసింహమూర్తి (బుజ్జి), ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, క్రీడాకారులు, క్రీడాభిమానులు, క్రీడ శిక్షకులు తదితరులు పాల్గొన్నారు.

న్యాయమూర్తికి ఏసుబాబు కుటుంబం కృతజ్ఞతలు

ప్రజాశక్తి - ముమ్మిడివరం

మతి స్థిమితం (మానసిక స్థితి) సక్రమంగా లేక బాధపడుతున్న వ్యక్తికి వైద్యం అందించాలని మేజిస్ట్రేట్ ఆదేశాలతో చికిత్స పొంది సంపూర్ణ ఆరోగ్య వంతుడిగా ఇంటికి తిరిగి రావడంతో కుటుంబ సభ్యులు మెజిస్ట్రేట్ కు కృతజ్ఞతలు తెలిపారు. ముమ్మిడివరం ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు పరిధిలోని కాట్రేనికొన మండలానికి చెందిన ధర్మాడి ఏసుబాబు మానసిక స్థితి సక్రమంగా లేక కుటుంబ సభ్యులు, చుట్టుపక్కల వారితో నిత్యం గొడవలు పడేవాడు. అంతే కాకుండా మహిళలు, స్కూల్‌కి వెళ్ళే పిల్లలు, వాహన దారులను రాళ్లతో కొడుతూ ఇబ్బందులకు గురి చేసేవాడు. ఈ విషయం మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ దృష్టికి వచ్చింది. చైర్మన్ తక్షణమే స్పందించి మతి స్థిమితం లేని వ్యక్తిని పోలీసుల ద్వారా ముమ్మిడివరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించి వైద్య పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. వైద్యులు పరీక్షించి మానసిక స్థితి లేని వ్యక్తిని విశాఖలోని మెంటల్ ఆసుపత్రికి తరలించి మెరుగైన చికిత్స అందించారు. చికిత్స అనంతరం ఏసుబాబు పూర్తిగా కోలుకున్నట్లు నిర్ధారించి, ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయిన ఏసుబాబును మంగళవారం లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ ఎదుట ప్రవేశపెట్టగా వైద్యుల నివేదికను మెజిస్ట్రేట్ మహమ్మద్ రహంతుల్లా కు అందజేశారు. పూర్తి ఆరోగ్యంతో ఉన్న గోపీని కుటుంబ సభ్యులకు అప్పగించారు.

బాధితులకు ఆర్థిక సాయం అందజేత

ప్రజాశక్తి - ఆలమూరు

బాధిత కుటుంబానికి గుమ్మి సర్పంచ్ గుణ్ణం రాంబాబు సాయం అందజేశారు. ఆలమూరుకు చెందిన అంగర సూర్యరావు కలవచర్లలో వీధి కుక్కల దాడిలో మతి చెందిన విషయం విదితమే. దీంతో స్పందించిన గుమ్మిలేరు సర్పంచ్ గుణ్ణం రాంబాబు వద్దుడి కుటుంబాన్ని మంగళవారం పరామర్శించి ఓదార్చారు. కుటుంబానికి తాను అండగా ఉంటానని అన్నారు. కొంత ఆర్థిక సాయంతో పాటుగా నిత్యవసర సరుకులు అందించారు.

ప్రజలు ఆశలు నెరవేర్చే బడ్జెట్

ప్రజాశక్తి - కొత్తపేట

పేద ప్రజల సంక్షేమాన్ని దష్టిలో పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వం 2024-25 ఆర్థిక సంవత్సరానికి రూ.2,94,427.25 కోట్లతో ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజల ఆశలు నెరవేరుస్తారని టిడిపిజిల్లా అధికార ప్రతినిధి ముత్యాల బాబ్జి అన్నారు మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకాల అమలుకు మొదటి బడ్జెట్ లోనే నిధులు కేటాయింపు జరగడం కూటమి ప్రభుత్వ నిబద్ధతకు తార్కాణం. అన్నారు..

అంగన్‌వాడీ కేంద్రంలో 'ఉల్లాస్'

ప్రజాశక్తి - ఆలమూరు

పినపళ్ల అంగన్వాడి కేంద్రంలో ఉల్లాస్ నవభారత్ సాక్షరత కార్యక్రమం మంగళవారం జనసేన ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కార్యదర్శి, పినపళ్ళ సర్పంచ్ సంగిత సుభాష్ అన్నారు. ఇందులో భాగంగా పొదుపు సంఘాల సభ్యులకు వాలంటీర్ టీచర్లు అవగాహన కలిగించే విధానాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో నిరక్షరాస్యులైన వయోజనులకు చదువు నేర్పించి అక్షరాస్యులుగా దిద్దాల్సిన బాధ్యత వాలంటీర్లపై ఉందన్నారు. కార్యక్రమంలో మాజీ ఎఎంసి చైర్మన్ ఒక్కపట్ల లక్ష్మణరావు, ఎంపిటిసి పెద్దిరెడ్డి పట్టాభి రామయ్య, మహిళలు పాల్గొన్నారు.

వైద్యసిబ్బందికి అవగాహన

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

అంగర ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారిణి డాక్టర్ పిఎన్ఎస్‌డి.రత్నకుమారి ఆధ్వర్యంలో మంగళవారం వైద్య ఆరోగ్య, క్షేత్రస్థాయి సిబ్బందికి న్యుమోనియా వ్యాధి (సాన్స్)పై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. వైద్య ఆరోగ్య శాఖ ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో డాక్టర్ రత్నకుమారి మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపిహెచ్ఇఒ జె.మల్లికార్జునుడు, హెల్త్ ఎడ్యుకేటర్ ఆరోగ్య కార్యకర్తలు ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
జాంపేట బ్రాంచి - 40455
డో.నెం. 28-27-45, గాంధీబొమ్మ దగ్గర, జాంపేట, రాజమండ్రి

జాంపేట శాఖ - బంగారు నగల వేలం ప్రకటన

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా మా శాఖలో తీసుకున్న ఋణములు ఎన్ని విధములుగా మీకు సమాచారం పంపిననూ దిగువ తెలిపినవారు తమ బాకీలను చెల్లించియుండలేదు. ఋణం చెల్లించవలసిన కాలం గడిచినందున ప్రధాన కార్యాలయం వారి ఉత్తర్వుల మేరకు సదరు బంగారు నగలను **ది. 14-11-2024 గురువారం మ॥ గం॥ 3.00లకు** ఈ జాంపేట శాఖ ఆవరణలో బహిరంగ వేలం వేసి వారి పేరునున్న బకాయిలు జమ కట్టుకొనుటకు నిర్ణయించడమైనది. వేలములో పాల్గొనదలచినవారు ది. 14-11-2024 మ॥ గం॥ 1.00 లోపు రూ. 5,000/- అడ్వాన్సుగా చెల్లించవలయును. ఎట్టి కారణము చూపకనే వేలమును రద్దు చేయుట గాని, వాయిదా వేయుట గాని బ్యాంక్ వారికి పూర్తి అధికారం కలదు. వేలం వేసిన బకాయిలు రద్దు కాని యెడల వారిపై చట్టరీత్యా తగు చర్యలు తీసుకొని మిగిలిన బకాయిలు వసూలు చేయబడును. మరియు వేలం తదితర ఖర్చులు వారి ఖాతాలకు వ్రాయబడును. ఈదిగువ పేర్కొనబడిన ఖాతాదారులలో ఎవరైనా మరణించిన యెడల వారి వారసులకు ఈ వేలం వర్తిస్తుంది. నోటీసులు తిరస్కరించిన వారికి పత్రికాముఖంగా చివరిగా తెలియజేయడమైనది.

జాంపేట శాఖ, తూర్పుగోదావరి జిల్లా, వేలం తేది: 14-11-2024 సమయం గం॥ 3.00లకు

క్ర.సం.	అప్పు ఖాతా నెం.	ఋణగ్రహీత పేరు, చిరునామా	నికర తూకం గ్రా॥
1.	42184909750	యండమూరి సూర్య లక్ష్మణ సుధాకర్	74.50
2.	42184932430	యండమూరి సూర్య లక్ష్మణ సుధాకర్	64.80
3.	42184950787	యండమూరి సూర్య లక్ష్మణ సుధాకర్	52.90

రాజమండ్రి
13-11-2024
బ్రాంచి మేనేజర్
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, జాంపేట బ్రాంచి

FORM NO. URC-2

Advertisement giving notice about registration under Part I of Chapter XXI of the Act
[Pursuant to section 374(b) of the Companies Act, 2013 and rule 4(1) of the Companies (Authorised to Register) Rules, 2014]

1. Notice is hereby given that in pursuance of sub-section (2) of section 366 of the Companies Act, 2013, an application is proposed to be made after fifteen days hereof but before the expiry of thirty days herein after to the Registrar at Vijayawada that BHAIRAV ROBOTICS LLP a Limited Liability partnership firm may be registered under Part I of Chapter XXI of the Companies Act 2013, as a company limited by shares.

2. The Principal objects of the company are as follows:-

The primary goal of the company is to be a leading player in the field of robotics and automation. This includes a broad range of activities aimed at leveraging advanced technologies to create innovative robotic solutions. The company's objectives can be broken down into several key areas:

1. Manufacturing and Development:
   - **Manufacturing Robots:** The company aims to manufacture a variety of robots, including teaching robots, security surveillance robots, humanoid robots, industrial robots, surgical robots, and laboratory robots.
   - **Drones:** It will also produce drones capable of operating on land, in the air, and underwater.
2. Research and Design:
   - **Research and Development:** A significant focus will be on researching and developing cutting-edge robotics technology.
   - **Design:** The company will design advanced robots and robotic systems tailored to various applications.
3. Software Development:
   - **Robotics Software:** Developing software to enhance the functionality of robots, particularly in areas like artificial intelligence and autonomous navigation.
4. Sales and Assembly:
   - **Buying and Selling:** Engaging in the commercial aspect of the business by buying components and selling the finished robotic products.
   - **Assembly:** Assembling robotic systems from various components to deliver fully functional robots.
5. Consultancy and Advisory Services:
   - **Consultancy:** Providing expert advice and consultancy services in the fields of robotics and automation.
   - **Advisory Services :** Offering guidance to businesses and organizations on integrating robotic solutions to improve efficiency and productivity.

In summary, the company's objective is to establish itself as a comprehensive provider of robotic solutions, covering everything from manufacturing and development to consultancy and advisory services, with a strong emphasis on innovation and advanced technology.

3. A copy of the draft memorandum and articles of association of the proposed company may be inspected at the office at **13-1-27, Main Road, Kakinada, East Godavari, Kakinada(Urban), Andhra Pradesh, India, 533001**

4. Notice is hereby given that any person objecting to this application may communicate their objection in writing to the Registrar at Central Registration Centre (CRC), Indian Institute of Corporate Affairs (IICA), Plot No. 6,7, 8, Sector 5, IMT Manesar, District Gurgaon (Haryana), Pin Code - 122050, within twenty one days from the date of publication of this notice, with a copy to the company at its registered office.

Dated this 13-11-2024

Name(s) of Applicant :
NAGARAMAKRISHNARAO COMMURI
COMMURI AMRITHA BINDU

మహారాజశ్రీ కాకినాడ 6వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
A.S. No. 27/2021

Between:
మానేపల్లి సుబ్రహ్మణ్యం -అపిలెంటు
మరియు
కవులూరి భవాని, వగైరా -రెస్పాండెంట్స్

R-4: చేతల తులసి, W/o. రాజు, డో.నెం. 57-9-66, మల్లిఖార్జున నగర్, రాజమహేంద్రవరం.
R-8: మానేపల్లి చిరంజీవులు, W/o. వెంకటేశ్వరులు, డో.నెం. 49-3-5, సామర్లకోట.
R-10: మానేపల్లి రఘు, S/o. వెంకటేశ్వరులు, డో.నెం. 49-3-5, సామర్లకోట.
R-11: ఇంజరపు నాగమణి, W/o. సత్యనారాయణ, డో.నెం. 49-3-5, సామర్లకోట.
R-12: కోటిపల్లి వెంకటలక్ష్మి, W/o. వీరబాబు, డో.నెం. 11-4-21, వీరరాఘవపురం, సామర్లకోట.

పై కేసులో కోర్టు వారు మీకు ఎన్నిమార్లు నోటీసులు పంపిన తీసుకొనకుండా కాలయాపన చేయుచు న్నందున ఈ పేపరు పబ్లికేషను ద్వారా మీకు నోటీసు పంపడమైనది. కావున మీరు ది. 11-12-2024వ తేదీన ఉదయం గం॥ 10.30 నిలకు పై కోర్టులో హాజరు అయి మీ ఆక్షేపణలు తెలియపరచుకోవలెను. లేనిచో మీ పరోక్షమున తీర్పు ఇచ్చెదరు.

టి.పి.ఆర్.చంద్రశేఖర్, అడ్వకేట్
కాకినాడ, సెల్: 9440337629

మహారాజశ్రీ కాకినాడ 6వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
I.A. No. 208/2021 in A.S. No. 27/2021

Between:
మానేపల్లి సుబ్రహ్మణ్యం -పిటీషనర్/అపిలెంటు
మరియు
కవులూరి భవాని, వగైరా -రెస్పాండెంట్స్/ రెస్పాండెంట్స్

R-4: చేతల తులసి, W/o.రాజు, డో.నెం. 57-9-66, మల్లిఖార్జున నగర్, రాజమహేంద్రవరం.
R-8: మానేపల్లి చిరంజీవులు, W/o. వెంకటేశ్వరులు, డో.నెం. 49-3-5, సామర్లకోట.
R-10: మానేపల్లి రఘు, S/o. వెంకటేశ్వరులు, డో.నెం. 49-3-5, సామర్లకోట.
R-11: ఇంజరపు నాగమణి, W/o. సత్యనారాయణ, డో.నెం. 49-3-5, సామర్లకోట.
R-12: కోటిపల్లి వెంకటలక్ష్మి, W/o. వీరబాబు, డో.నెం. 11-4-21, వీరరాఘవపురం, సామర్లకోట.

పై నెంబరు అప్పీలు పిటీషనులో శ్రీ కోర్టు వారు మీకు ఎన్నిమార్లు నోటీసులు పంపిన తీసుకొనకుండా కాలయాపన చేయుచు న్నందున ఈ పేపరు పబ్లికేషను ద్వారా మీకు నోటీసు పంపడమైనది. కావున మీరు ది. 11-12-2024వ తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు పై కోర్టులో హాజరు అయి మీ ఆక్షేపణలు తెలియపరచుకోవలెను. లేనిచో మీ పరోక్షమున తీర్పు ఇచ్చెదరు.

టి.పి.ఆర్.చంద్రశేఖర్, అడ్వకేట్
కాకినాడ, సెల్: 9440337629

మహారాజశ్రీ రామచంద్రపురం సీనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో
E.P.No.33/2018
O.S.No.262 / 2013

Between:
పడాల వీర వెంకట సత్యనారాయణ రెడ్డి (డైడ్) వగైరాలు ...DHR's
And
To.
సత్తి విజయ భారతి, W/o. వేణుగోపాల కృష్ణారెడ్డి, 28 సం॥లు, డోర్‌నెం. 2-23-15, సాయికృష్ణనగర్, ILTD గేటు దగ్గర, 5వ వీధి, రాజమండ్రి, RJYPJCJ ...5వJDR

పై నెంబరు EP దావా గ్రందమునకు సంబందించి 5వJDR యొక్క అప్పియరెన్స్ నిమిత్తం ది.**18-11-2024** వాయిదాగా అయిఉన్నది. కాబట్టి మీరు ఆ రోజు ఉదయం **10-30**ని॥లకు శ్రీ కోర్టు వారి ఎదుట స్వయముగా గాని, లేదా మీ అడ్వకేట్ గారి ద్వారా గాని శ్రీ కోర్టు వారి ఎదుట హాజరై మీ సంజాయిషీ దాఖలు చేసుకోవలెను. లేని ఎడల మీకు పరోక్షముగా తీర్మానించబడునని తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులను అనుసరించి)
శ్రీ T.V.నారాయణ రెడ్డి
రామచంద్రపురం, శ్రీ S.తాతారెడ్డి
05-11-2024 DHR'sతరపు అడ్వకేట్స్

మహారాజశ్రీ 8వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం
(మైనరు అయిన కంచుమర్తి కుషాల్, వయస్సు 10 సం॥లు కొరకు)
G.O.P. 83/2024

Between:
కంచుమర్తి నాగ విద్య, W/o. (లేటు) వెంకట సీతారామచంద్రరావు, హిందువు, వయస్సు 37, Permanent Resident of USA, now R/o. D.No. 46-22-16, దానవాయిపేట, రాజమహేంద్రవరం -పిటీషనర్
AND
Nil -రెస్పాండెంట్స్

పై నెంబరు గార్డియన్ O.P. నందు కంచుమర్తి కుషాల్ మైనర్ అయినందున అతని తల్లి గారు మరియు గార్డియన్‌గా శ్రీమతి కంచుమర్తి నాగ విద్య గార్ని మైనర్ యొక్క ఈక్రింది షెడ్యూలు ఆస్తినందు మైనర్‌కు గల అవిభక్త వాటాను మైనర్ చదువు, పోషణ, అభివృద్ధి మరియు బకాయి తీర్మానం కొరకు విక్రయించుటకు అనుమతులు కోరుచూ గార్డియన్ O.P. దాఖలు చేసియున్నారు. కనుక పై నెంబరు గార్డియన్ O.P. నందు కోరిన పరిహారము ఇప్పించుటకు ఎవరికైన ఏమైన అభ్యంతరములు ఉన్న ఎడల **ది. 22-11-2024వ తేదీన ఉదయం 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట హాజరు వారి అభ్యంతరములు తెలియజేయవలసిందిగా యావన్మందికి తెలియజేయడమైనది.

PETITION SCHEDULE

All that vacant house plot of an extent of 597 sq.yards layout Plot No. C-4, covered by R.S. Nos. 258/1, 258/2 and 260 at Door No. 75-6-40 situate in Old Block No. 1, Prakash Nagar (previously Gandhi-Prakash Nagar Panchayat), Rajamahendravaram, Rajamahendravaram Municipal Corporation area, within the limits of District Registrar, Rajamahendravaram, East Godavari District is bounded and butted on:

EAST: Plot No. C-5 - 82.02 ft 25.05 mt. **WEST:** Plot No. C-3 - 82.05 ft or 25.18 mt. **NORTH:** Road - 65.08 ft or 20.02 mt. **SOUTH:** Plot No. C-11 - 65.01 ft or 19.85 mt.

మద్దూరి శివ సుబ్బారావు
మద్దూరి ఎస్.ఆర్.శశిభూషణ్
V.శ్రీనివాసరావు
రాజమండ్రి **P.R.P.యాదవ్**
09-11-24 అడ్వకేట్స్, రాజమండ్రి

'సూపర్ సిక్స్ అమలులో చంద్రబాబు విఫలం'

ప్రజాశక్తి - రావులపాలెం

సూపర్ సిక్స్ పథకాల అమలులో సిఎం చంద్రబాబు విఫలమయ్యారని మాజీ ఎంఎల్ఎ చిర్ల జగ్గిరెడ్డి విమర్శించారు. నియోజకవర్గ వైసిపి పార్టీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన పాత్రికేయులు సమావేశంలో జగ్గిరెడ్డి మాట్లాడుతూ సిఎం చంద్రబాబు ఐదు నెలలు బడ్జెట్ ప్రవేశపెట్టలేని పరిస్థితిలో ఉన్నారని అన్నారు. ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్ లో సూపర్ సిక్స్ పథకాలు ఇవ్వలేమని చెప్పకనే చెప్పారని గుర్తుచేశారు. అబద్ధపు సూపర్ సిక్స్ పథకాలను ఆశచూపి సిఎం అయ్యారని జగ్గిరెడ్డి అన్నారు. ప్రజలు ఇవన్నీ గమనిస్తున్నారని రానున్న రోజుల్లో మీకు కచ్చితంగా బుద్ధి చెప్తారని జగ్గిరెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి సభ్యులు సభ్యులు కుడుపూడి శ్రీనివాసరావు, కొత్తపేట ఎంపిపి మార్గాన గంగాధర్, వైసిపి నాయకులు గొల్లపల్లి డేవిడ్ రాజ్, కప్పల శ్రీధర్,తమ్మన శ్రీనివాస్, దొమ్మేటి అర్జునరావు, జవ్వాది రవి తదితరులు పాల్గొన్నారు.

లింక్ దస్తావేజు పోయినది

పులగం భవాని w/o.వీర రఘువరెడ్డి DNo. 5-88 R/o కుతుకులూరు విలేజ్ అనపర్తి తూ॥గో॥జిల్లాలో నివసిస్తున్న నాయొక్క ఒరిజినల్ లింక్ దస్తావేజు నెం.**1778/2021** ది.**21-06-2021** అనపర్తి సబ్‌రిజిష్టర్ ఆఫీసులో రిజిష్టరు కాబడిన లింక్ దస్తావేజు ది.**23-10-2024**వ తేదిన జిరాక్స్ నిమిత్తం వెళ్ళుచుండగా అనపర్తి సెంటర్ నందు పడిపోయినది ఎవరికైన దొరికిన యెడల ఈ క్రింది అడ్రస్‌కు తెలియపర్చవలసిందిగా కోరుచున్నాను.

పులగం భవాని
డోర్ నెం. 5-88,కుతుకులూరు విలేజ్
అనపర్తి,తూర్పుగోదావరి జిల్లా

మహారాజశ్రీ 2వ అదనపు డిస్ట్రిక్ట్ కోర్టు, అమలాపురం
I.A. 1160/2024 in I.A. 584/15 in O.S. 22/15

Between:
Pentapat Balaji ...*Plaintiff*
AND
1. Mattaparthi Satyavathi (died)
2. Guttula Narayanamma (died)
and 3 Others ...*Defendants*

5వ ప్రతివాది:
Guttula Nagaraju, S/o. Satyanarayana, D.No. 6-40/2, Backside of Mutyalamma Temple, Munganda, P.Gannavaram Mandal.

ఈ దావాలో 2వ ప్రతివాది అయిన గుత్తుల నారాయణమ్మ (లేటు) మీరు కూడా వారసులుగా మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపినను మీరు కాలయాపన చేస్తుండుట వలన శ్రీ కోర్టు వారు 5వ ప్రతివాదిగా మీకు నోటీసు ఆర్డరు వేసినారు. మీరు **ది. 6-12-2024వ తేదీన ఉదయం 10.30 గంటలకు** మీరు ప్రత్యక్షంగా గాని, లాయరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరు అయి మీకు ఆక్షేపణలు ఏమైన ఉన్నచో తెలుపగలరు. లేనిచో మీ పరోక్షమున కేసు కొట్టివేయబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో)

T.S.S.KAMALA @ ROSHNI
Amalapuram Advocate, Amalapuram
Dt. 11-11-2024 Cell: 7013665313

మహారాజశ్రీ కొవ్వూరు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.A. No. 591/2023,(SECTION 5 PETITION)
O.S. 231/2016

Between:
శ్రీమతి మద్దుకూరి సూర్యకాంతం, వగైరా -పిటీషనర్లు/ వాదులు
మరియు
ది డిస్ట్రిక్ట్ కలెక్టర్, పశ్చిమగోదావరి జిల్లా, ఏలూరు వగైరా -రెస్పాండెంట్స్/ ప్రతివాదులు

To:
9 మరియు 10వ రెస్పాండెంట్స్/ ప్రతివాదులు:
9) కొండేపాటి వరప్రసాద్, తండ్రి: లేటు నాగేశ్వరరావు, పెద్దాపురం, గోపాలపురం మండలం
10) కొమ్మారెడ్డి ఉమా మహేశ్వరి, భర్త: రామ్మోహన్, పెద్దాపురం, గోపాలపురం మండలం

పై నెంబరు పిటిషన్‌లో **I.A. No. 591/2023,(SECTION 5 PETITION) In O.S. 231/2016** పిటిషన్ సంగతులు తెలియజేయు నిమిత్తం 9 మరియు 10వ రెస్పాండెంట్స్ / ప్రతివాదులు కు కోర్టు ద్వారాను మరియు రిజిస్టర్ పోస్ట్ ద్వారాను ఎన్ని పర్యాయాలు నోటీసులు పంపినప్పటికీ సదరు పై రెస్పాండెంట్స్ / ప్రతివాదులు బుద్ధి పూర్వకముగా avoid చేయుచున్న కారణంగా శ్రీ కోర్టువారు ఉత్తర్వుల ప్రకారం పేపరు ప్రచురణ ద్వారా పిటిషన్ సంగతులు తెలియజేయడమైనది. పై నెంబరు పిటిషన్‌లో మీకు ఏవైనా అభ్యంతరములు వున్న యెడల ది.**20-11-2024** వ తేదిన ఉదయం **10-30** ని॥లకు శ్రీ కోర్టువారి ఎదుట మీరు స్వయంగా కాని ప్లీడరు గారి ద్వారా గాని హాజరై ఏమైనా ఆక్షేపణలు వున్న యెడల తెలియపర్చుకోవచ్చును. లేని యెడల వారి పరోక్షమున తీర్మానించడమగునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

వాయిదా : **20-11-2024**
ఆత్కూరి సత్యనారాయణ
పిటిషనర్లు తరపు అడ్వకేట్
కొవ్వూరు. సెల్:9849847197
ది. 01-11-2024 కొవ్వూరు.,తూ॥గో॥జిల్లా

మహారాజశ్రీ కొవ్వూరు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
(Abatement Set Aside Petition)
I.A. No. 592/2023, O.S. 231/2016

Between:
శ్రీమతి మద్దుకూరి సూర్యకాంతం, వగైరా -పిటీషనర్లు/ వాదులు
మరియు
ది డిస్ట్రిక్ట్ కలెక్టర్, పశ్చిమగోదావరి జిల్లా, ఏలూరు వగైరా -రెస్పాండెంట్స్/ ప్రతివాదులు

To:
9 మరియు 10వ రెస్పాండెంట్స్/ ప్రతివాదులు:
9) కొండేపాటి వరప్రసాద్, తండ్రి: లేటు నాగేశ్వరరావు, పెద్దాపురం, గోపాలపురం మండలం
10) కొమ్మారెడ్డి ఉమా మహేశ్వరి, భర్త: రామ్మోహన్, పెద్దాపురం, గోపాలపురం మండలం

పై నెంబరు పిటిషన్‌లో **I.A. No. 592/2023,(ABATEMENT SET ASIDE PETITION) In O.S. 231/2016** పిటిషన్ సంగతులు తెలియజేయు నిమిత్తం 9 మరియు 10వ రెస్పాండెంట్స్ / ప్రతివాదులు కు కోర్టు ద్వారాను మరియు రిజిస్టర్ పోస్ట్ ద్వారాను ఎన్ని పర్యాయాలు నోటీసులు పంపినప్పటికీ సదరు పై రెస్పాండెంట్స్ / ప్రతివాదులు బుద్ధి పూర్వకముగా avoid చేయుచున్న కారణంగా శ్రీ కోర్టువారు ఉత్తర్వుల ప్రకారం పేపరు ప్రచురణ ద్వారా పిటిషన్ సంగతులు తెలియజేయడమైనది. పై నెంబరు పిటిషన్‌లో మీకు ఏవైనా అభ్యంతరములు వున్న యెడల ది.**20-11-2024** వ తేదిన ఉదయం **10-30** ని॥లకు శ్రీ కోర్టువారి ఎదుట మీరు స్వయంగా కాని ప్లీడరు గారి ద్వారా గాని హాజరై ఏమైనా ఆక్షేపణలు వున్న యెడల తెలియపర్చుకోవచ్చును. లేని యెడల వారి పరోక్షమున తీర్మానించడమగునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

వాయిదా : **20-11-2024**
ఆత్కూరి సత్యనారాయణ
పిటిషనర్లు తరపు అడ్వకేట్
కొవ్వూరు. సెల్:9849847197
ది. 01-11-2024 కొవ్వూరు.,తూ॥గో॥జిల్లా

దస్తావేజులు పోయినవి

డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఇప్పనపాడు మండలం, డో.నెం.5-85రు కాపురస్తులు కట్టా బ్రహ్మానంద స్వరూప్‌జీ గారి కుమారుడు **కట్టా పార్థ వెంకట శ్యామ్‌ప్రసాద రావు** గారు యావన్మందికి తెలియజేయునది ఏమనగా,

నా ఆస్తి యొక్క ది.24-08-2000 సం॥రంకు క్రయ దస్తావేజు నెం.5671/2000 (SRO కాకినాడ) సంబంధించి లింక్ దస్తావేజులు (1) దస్తావేజు నెం.237/1939, (2) దస్తావేజు నెం.2571/1960, (3) దస్తావేజు నెం.745/1966, (4) దస్తావేజు నెం.305/1990గల దస్తావేజులను జిరాక్స్ నిమిత్తం ది.11-10-2024వ తేదీన మండపేట నుండి కాకినాడ భానుగుడి సెంటర్‌కు వచ్చు చుండగా మార్గమధ్యలో పడిపోయినవి. ఎవరికైన ఈ దస్తావేజులు దొరికిన యెడల ఈ క్రింది అడ్రసుకు అందజేయగలరు.

కట్టా పార్థవెంకట శ్యామ్ ప్రసాదరావు
డో.నెం.5-85, ఇప్పనపాడు మండలం,
డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా,
సెల్: 9010508307

IN THE COURT OF HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE, RAMACHANDAPURAM
O.S.No.394/2024

Between:
Chilakapati Veerayya
and 11 others ...Plaintiffs
and
Neduri Jagjeevan Rao and
4 others ...Defendants

To: Defendants:
1) Neduri Jagjeevan Rao, S/o. Chettayya, aged 49 years, Agriculture, R/o. D.No.3-40, Patapeta, Near Jagjivanram Statue, Chodavaram Village, Ramachandrapuram Mandal, Dr. B.R.Ambedkar Konaseema District.
2) Juttuka Samuel, S/o. Pagelu, aged 55 years, Agriculture, R/o. Patapeta, Near Jagjivanram Statue, Chodavaram Village, Ramachandrapuram Mandal, Dr. B.R. Ambedkar Konaseema District.
3) Juttuka Mariyadasu, S/o. Pagelu, aged 53 years, Agriculture, R/o. Patapeta, Near Jagjivanram Statue, Chodavaram Village, Ramachandrapuram Mandal, Dr. B.R. Ambedkar Konaseema District.
4) Mandapalli Dorababu, S/o. Yashiah, aged 40 years, Agriculture, R/o. Patapeta, Near Jagjivanram Statue, Chodavaram Village, Ramachandrapuram Mandal, Dr. B.R. Ambedkar Konaseema Dist.
5) Neduri Padmanabham, S/o. Subbarao, aged 45 years, Agriculture, R/o. Patapeta, Near Jagjivanram Statue, Chodavaram Village, Ramachandrapuram Mandal, Dr. B.R. Ambedkar Konaseema Dist.

పై నెంబరు దావాలో వాదులు అందరు కలిసి 1 to 5 ప్రతివాదులపై చోడవరం గ్రామంలో గల సర్వే నెం.284లో య.0.39 సెంట్లు, సర్వే నెం.286లో య.1.22 సెంట్లు, సర్వే నెం.277లో య.1.77 సెంట్లు వెరశి య.3.38 సెంట్లు భూమిని (స్మశానాన్ని) అనుకొనియున్న వారి తాలూకు వ్యవసాయ భూమిలోనికి అక్రమ ప్రవేశ ప్రయత్నాలను నిరోధించాలని కోర్టువారిని కోరుతూ టెంపరరీ ఇంజంక్షన్ ఉత్తర్వుల కొరకు దావా దాఖలు చేసినారు. అయితే ఈ విషయములపైన ఉదహరించిన 1 to 5 ప్రతివాదులు మాత్రమే కాకుండా చోడవరం గ్రామస్తులలో ఎవరికైనను పై విషయములపై ఏ విధమైన అభ్యంతరములు ఉన్నను పైన తెల్పిన ప్రొసీడింగ్స్ పార్టీగా జాయిన్ అయ్యి దావా గ్రంథమును నడుపుకొనవచ్చునని శ్రీ కోర్టువారు ఆదేశించడమైనది. శ్రీ కోర్టువారు సదరు దావాను ది.**27-11-2024** తేదీకి వాయిదా వేసినారు. ఆరోజు ఉదయం **10.30** ని॥లకు పై శ్రీ కోర్టువారి ఎదుట స్వయంగా గాని, వకీలు ద్వారా గాని 1 to 5 ప్రతివాదులు మరియు చోడవరం గ్రామ కాపురస్తులు ఎవరికైనా అభ్యంతరములు ఉన్న యెడల పై దావా నడుపుకొనవచ్చునని ఇందుమూలంగా తెలియజేయడమైనది. లేనియెడల పై దావా మీ పరోక్షమున తీర్మానించబడును.

(కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

Dr.మేడపాటి ధర్మారెడ్డి, అడ్వకేట్
ప్రతాప్‌నగర్, కాకినాడ, సెల్: 8099505050
S.హరికృష్ణ, అడ్వకేట్
రామచంద్రపురం, సెల్: 9866143874

IN THE COURT OF HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE, RAMACHANDAPURAM
I.A. No.671/2024 in O.S.No.394/2024

Between:
Chilakapati Veerayya
and 11 others ...Petitioners/Plaintiffs
and
Neduri Jagjeevan Rao and
4 others ...Respondents/Defendants

To: Respondents:
1) Neduri Jagjeevan Rao, S/o. Chettayya, aged 49 years, Agriculture, R/o. D.No.3-40, Patapeta, Near Jagjivanram Statue, Chodavaram Village, Ramachandrapuram Mandal, Dr. B.R.Ambedkar Konaseema Dist.
2) Juttuka Samuel, S/o. Pagelu, aged 55 years, Agriculture, R/o. Patapeta, Near Jagjivanram Statue, Chodavaram Village, Ramachandrapuram Mandal, Dr. B.R. Ambedkar Konaseema District.
3) Juttuka Mariyadasu, S/o. Pagelu, aged 53 years, Agriculture, R/o. Patapeta, Near Jagjivanram Statue, Chodavaram Village, Ramachandrapuram Mandal, Dr. B.R. Ambedkar Konaseema District.
4) Mandapalli Dorababu, S/o. Yashiah, aged 40 years, Agriculture, R/o. Patapeta, Near Jagjivanram Statue, Chodavaram Village, Ramachandrapuram Mandal, Dr. B.R. Ambedkar Konaseema Dist.
5) Neduri Padmanabham, S/o. Subbarao, aged 45 years, Agriculture, R/o. Patapeta, Near Jagjivanram Statue, Chodavaram Village, Ramachandrapuram Mandal, Dr. B.R. Ambedkar Konaseema Dist.

పై నెంబరు పిటీషన్‌లో పిటీషనర్స్ అందరు కలిసి 1 to 5 రెస్పాండెంట్స్‌పై చోడవరం గ్రామంలో గల సర్వే నెం.284లో య.0.39 సెంట్లు, సర్వే నెం.286లో య.1.22 సెంట్లు, సర్వే నెం.277లో య.1.77 సెంట్లు వెరశి య.3.38 సెంట్లు భూమిని (స్మశానాన్ని) అనుకొనియున్న వారి తాలూకు వ్యవసాయ భూమిలోనికి అక్రమ ప్రవేశ ప్రయత్నాలను నిరోధించాలని కోర్టువారిని కోరుతూ టెంపరరీ ఇంజంక్షన్ ఉత్తర్వుల కొరకు పిటీషన్ దాఖలు చేసినారు. అయితే ఈ విషయములపైన ఉదహరించిన 1 to 5 రెస్పాండెంట్స్ మాత్రమే కాకుండా చోడవరం గ్రామస్తులలో ఎవరికైనను పై విషయములపై ఏ విధమైన అభ్యంతరములు ఉన్నను పైన తెల్పిన ప్రొసీడింగ్స్ పార్టీగా జాయిన్ అయ్యి పిటీషన్ గ్రంథమును నడుపుకొనవచ్చునని శ్రీ కోర్టువారు ఆదేశించడమైనది. శ్రీ కోర్టువారు సదరు టెంపరరీ ఇంజంక్షన్ పిటీషన్‌ను ది.**27-11-2024** తేదీకి వాయిదావేసినారు. ఆరోజు ఉదయం **10.30** ని॥లకు పై శ్రీ కోర్టువారి ఎదుట స్వయంగా గాని, వకీలు ద్వారా గాని 1 to 5 రెస్పాండెంట్స్ మరియు చోడవరం గ్రామ కాపురస్తులు ఎవరికైనా అభ్యంతరములు ఉన్న యెడల పై పిటీషన్ నడుపుకొనవచ్చునని ఇందుమూలంగా తెలియజేయడమైనది. లేనియెడల పై పిటీషన్ మీ పరోక్షమున తీర్మానించబడును. **(కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)**

Dr.మేడపాటి ధర్మారెడ్డి, అడ్వకేట్
ప్రతాప్‌నగర్, కాకినాడ, సెల్: 8099505050
S.హరికృష్ణ, అడ్వకేట్
రామచంద్రపురం, సెల్: 9866143874